తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఖమ్మం, మహబూబ్ నగర్
శుక్రవారం 23-8-2024 పేజీలు : 8

జఫర్‌గడ్ మండలం కూనూరులో
డ్రాగన్ పండ్ల తోటలో పని చేస్తున్న కూలీలు
సాగును ప్రోత్సహించేందుకు సర్కారు సాయం
మూడేళ్ల వరకు నిర్వహణ ఖర్చుల చెల్లింపు
16 రకాల మొక్కల పెంపకం
చిన్న, సన్నకారు రైతులకే అవకాశం
జిల్లాలో 600 ఎకరాల్లో సాగు లక్ష్యం



# పండ్ల తోటలకు ప్రాధాన్యం

ఖమ్మం ఆగస్టు 22 : సంప్రదాయ పంటలకు బదులు ఉద్యాన పంటల సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వివిధ రకాల పండ్ల తోటల విస్తీర్ణం పెంచేందుకు సర్కారు కసరత్తు చేస్తోంది. ఆసక్తి ఉన్నవారికి సహకారం అందిస్తోంది. పలురకాలుగా రాయితీలను వర్తింపజేస్తోంది. మొక్కల కొనుగోలు దగ్గర నుంచి ఫలసాయం అందే వరకు వివిధ దశల్లో అయ్యే ఖర్చులను ఉపాధి హామీ కింద చెల్లిస్తోంది. అయిదు ఎకరాల లోపు నీటి వసతి కలిగిన భూమి ఉన్న రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవచ్చు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రతీ మండలానికి 50 ఎకరాల చొప్పున జిల్లాలోని 12 మండలాలకు కలిపి మొత్తం 600 ఎకరాల్లో పండ్ల తోటలను సాగు చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకోసం అర్హులైన రైతుల నుంచి దరఖాస్తులు కోరుతున్నారు.చిన్న, పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా పండ్ల ఉత్పత్తి లేక ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. పండ్లకు మార్కెట్‌లో నానాటికీ డిమాండ్ పెరుగుతోంది. మరో వైపు నీటివనరులు సమృద్ధిగా ఉంటూండడంతో ఏటా వరి సాగు విస్తీర్ణం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా పండ్ల తోటల సాగును పెంచేందు కు సర్కారు చర్యలు చేపట్టింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ (ఎన్‌ఆర్‌ఈజీఎస్) నిధుల ద్వారా రైతు లకు సహాయం అందేలా జిల్లా యంత్రాంగం కార్యా చరణ రూపొందించింది. ఐదు ఎకరాల వరకు గల చిన్న, సన్నకారు రైతులకు ప్రాధాన్యం ఇస్తోంది. జిల్లా లో గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఈ పథకం అమలు చేస్తున్నారు. జిల్లాలోని అన్ని మండ లాల్లో చిన్న, సన్నకారు రైతుల ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా పండ్ల తోటల పెంప కానికి చర్యలు చేపట్టారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలే

**- షరతులు లేని రుణమాఫీ చేయాలి - రుణమాఫీ పై బిఆర్ఎస్ ధర్నా నిరసన!!**

**- అధికార పక్షంపై కదం తొక్కిన ప్రతిపక్షం!! - మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**




**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల పూర్తి రుణమాఫీ చేస్తానని ఇచ్చిన హామీ విస్మరించిన అధికార కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో ధర్నా నిరసన చేపట్టారు వనపర్తి జిల్లా కేంద్రంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షులు గట్టుయాదవ్. టిఆర్ఎస్ పార్టీ నాయకులు వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, గంధం పరంజ్యోతి ఏర్పాటు చేసిన ధర్నా నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలే మిగిలాయని షరతులు లేని లేని రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు కేవలం 50% మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలేని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని కాంగ్రెస్ పాలనలో రైతులకు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయని అటు రుణమాఫీ రావడం లేదని ఇచ్చిన ఆల్ గ్యారెంటీలు నిలబెట్టుకోవడం లేదని ప్రజలను నమ్మించి నచ్చే ఉంచారని సమయపాలన లేని విద్యుత్ కోతలతో వ్యాపారస్తులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కాంగ్రెస్ అంటేనే కష్టాలను గుర్తు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారుఈ కార్యక్రమానికి బి,ఆర్,ఎస్ పార్టీ వనపర్తి మండల మరియు వనపర్తి పట్టణపార్టీ ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, సింగిల్ విండో చైర్మన్లు డైరెక్టర్లు, రైతు సమితి అధ్యక్షులు, తెలంగాణ ఉద్యమకారులు, అన్ని గ్రామాల%ు% అధ్యక్ష కార్యదర్శులు, పట్టణ పార్టీ అధ్యక్షులు%ు% మండల పార్టీ అధ్యక్షులు,బి,ఆర్,ఎస్ పార్టీ అనుబంధ సంఘాలు ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ, మహిళా, యువత, రైతు, సంఘాల నాయకులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రుణమాఫీ పై ప్రతిపక్ష నాయకుల ధర్నా సిగ్గుచేటు

**సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి**

**అక్షర విజేత ముదిగొండ:**



ముదిగొండ లో ప్రతిపక్ష నాయకులు రైతుల రుణమాఫీ కాలేదని ధర్నా చేయడం సిగ్గుచేటని ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి అన్నారు. సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రూ. 2లక్షలు రుణమాఫీ చేయడం జరుగుతుంది రైతు ఎవరు అధైర్య పడొద్దు అన్నారు. స్వయంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు రుణమాఫీ పై రైతులకు పూర్తి సమాచారంతో భరోసా ఇచ్చినప్పటికీ, ధర్నాలు రాస్తారోకోలు చేయడం హేమమన్నారు. రుణమాఫీ పూర్తికాకముందే ప్రభుత్వంపై ప్రతిపక్షం బురదజల్లాలని చూస్తుందన్నారు. రుణమాఫీ పై కొన్ని బ్యాంకులు రైతుల పూర్తిస్థాయి వివరాలను అందించలేకపోయాయని, కొంతమంది రైతుల ఆధార్ కార్డుల తప్పులు ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన రుణాలను ఈ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసి విముక్తిని కల్పించిందన్నారు. ప్రతి కుటుంబంలో రేషన్ కార్డు ఉన్నా లేకపోయినా రైతుకి రూ. 2 లక్షల రుణమాఫీ ఇచ్చిన మాటకు కట్టుబడి తప్పక చేస్తుందని చైర్మన్ యలగొండ స్వామి తెలిపారు.

## ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో పినపాక శాసనసభ్యులు

# పాయం వెంకటేశ్వర్లుకి. వినతి పత్రం అందజేత

**అక్షర విజేత అశ్వారావుపేట**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి పరిరక్షణ మణుగూరు ఏరియా మనుగడకై కొత్త బొగ్గు గనులు ప్రారంభించాలని ప్రభుత్వం స్పందించాలనీ కోరుతూ, ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో గురువారం నాడు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకి.స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా. మాట్లాడుతూ, మణుగూరు ఏరియాలో ప్రస్తుతం బొగ్గు ఉత్పత్తి పనులు కొనసాగుతున్న గనులు మరో ఐదు లేదా ఆరు సంవత్సరాలలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోనుందని ఇప్పటినుండే ప్రభుత్వం స్పందించి మణుగూరులో కొత్త భూగర్భ గనుల ఏర్పాటుకు చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. 1974లో నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు గారి చేతుల మీదుగా ప్రారంభమైన పీకే-1 అనంతరం పీకే-2, పీకే-3 ఓసి-1, ఓసి-2, ఓసి-3, సెంటినరీ ఓసి, ఓ సి-4 మణుగూరు ఓసి గనుల ఏర్పాటుతోపాటు విస్తరణలతో సింగరేణి తో పాటు మణుగూరు పట్టణం కూడా ఎంతో అభివృద్ధి చెందిందని ఈ ప్రాంత అభివృద్ధిలో సింగరేణి బొగ్గు గనులు కీలకపాత్ర పోషించాయన్నారు అశ్వాపురం భారజల కర్మాగారం, భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ (బి టి పి ఎస్)నిర్మాణాలతో మణుగూరు పురోగతికి మరింత తోడ్పాటు అందించాయనీ చెప్పటంలో అతిశయోక్తి లేదన్నారు. ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కూడా ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి దొరుకు తుందినీ కానీ ప్రస్తుతం నడుస్తున్న బొగ్గు గనుల్లో బొగ్గు నిండుకొందని దీంతో అనివార్యంగా కొద్ది సంవత్సరాలలో గనులు మూతపడనున్న నేపథ్యంలో మణుగూరు అభివృద్ధి పై నీలి నీడలు కమ్ముకున్నాయన్నారు. ఈ ప్రాంత శాసనసభ్యులుగా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లాలని మణుగూరు ప్రాంతంలో ఎక్కువమందికి ఉపాధి దొరకటంతో పాటు పర్యావరణానికి నష్టం కలిగించని మరికొన్ని కొత్త భూగర్భ గనుల ఏర్పాటు చర్యలు చేపట్టాలని మణుగూరు మనుగడను కాపాడాలని నిర్వాసితులకు స్థానిక నిరుద్యోగులకు ఉపాధి దొరికే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మణుగూరు ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్, పి వై ఎల్ నాయకులు సాధన పల్లి రవి, ఆర్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన గడువు వరకు సి.సి రోడ్డు నిర్వహణ బాధ్యతలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి**



వనపర్తి జిల్లా కేంద్రంలోగురువారం సాయంత్రం అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి వనపర్తి మున్సిపాలిటీలోని 22వ వార్డు, సాయికృష్ణ కాలని నుండి తాళ్ళ చెరువు గుండ వేసిన సి సి రోడ్లు, తాళ్ళ చెరువు పచ్చదనం అభివృద్ధి కొరకు రూ. 104 లక్షల వ్యయంతో పనులు చేపట్టగా ఫైనల్ బిల్లు నిమిత్తం కలక్టర్ స్వయంగా పరిశీలించారు. అదేవిధంగా టీచర్ చంద్రయ్య ఇంటి నుండి ఉమర్ కట్టెల మిషన్, జమ్మి చెట్టు వరకు వేసిన సి.సి డ్రైన్ రూ. 29 లక్షల పనులను కలక్టర్ పరిశీలించారు. నిర్దేశించిన గడువు వరకు సి.సి రోడ్డు నిర్వహణ బాధ్యతలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.రోడ్డు నాణ్యత, వేసిన విస్తీర్ణం చదరపు మీటర్లు సరిగ్గా ఉన్నాయా లేవా అని వాస్తవికంగా ఉన్న వాటికి యం.బి రికార్డు తో సరిచూశారు. తాళ్ళ చెరువు కట్ట ఇరువైపులా కొన్ని చెట్లు చనిపోయాయని, పోయిన వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటించాలని కాంట్రాక్టర్ ను సూచించారు. 2025 వరకు నిర్వహణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. ఎల్.ఆర్.ఎస్ కు దరఖాస్తు చేసుకున్న అక్రమ లే అవుట్ ను పరిశీలించిన జిల్లా కలక్టర్ ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధికరణలో భాగంగా మారేమ్మకుంట వద్ద సర్వే నెంబర్ 41లో మారుతి నగర్ లే అవుట్ ను పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి ద్వారా లే ఔట్ ప్లాన్, రోడ్ల నిబంధనలకు విరుద్ధంగా ఏమున్నాయి అనేవి పరిశీలించారు. లే అవుట్ లోని 33 ఫీట్లు, 40 ఫీట్ల రోడ్డు వెంటనే ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని యజమానిని ఆదేశించారు. ఇప్పటి వరకు అమ్మిన ప్లాట్లు, ఇంకా మిగిలిన ప్లాట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. లే అవుట్ క్రమబద్ధికరించే వరకు మిగిలిన ప్లాట్లు అమ్మవద్దని ఆదేశించారు. లే అవుట్ క్రమబద్ధీకరించేందుకు తీసుకోవాల్సిన చర్యలు ప్రారంభించాలని టి.పి ఓ ను ఆదేశించారు. నల్ల చెరువును పరిశీలించిన కలక్టర్వచ్చే వినాయక నిమజ్జనానికి నల్ల చెరువు దగ్గర ఉన్న పరిస్థితులు, చేపట్టాల్సిన సౌకర్యాలను కలక్టర్ పరిశీలించారు. మరోమారు వచ్చి చేపట్టాల్సిన పనులపై చర్చిద్దామని అప్పటి వరకు చెరువులో ఉన్న చెత్తను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, డి. టి మధుసూదన్, టౌన్ ప్లానింగ్ అధికారులు, సహాయ ఇంజనీర్లు కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుండే ఇంటింటి ఓటర్లు జాబితా సర్వే

**ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**మండల తాహసిల్దార్ కరుణాకర్ రెడ్డి**

**అక్షర విజేత ముదిగొండ**

రేపటి నుండే మండల కేంద్రం ముదిగొండతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఇంటింటి ఓటర్ల జాబితా సర్వేని నిర్వహిస్తున్నట్లు మండల తహసిల్దార్ కరుణాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలోని ఓటర్లందరూ ఓటర్ కార్డులోని తమ తప్పులను సరి చేసేందుకు వీలుగా మీ ఇంటికే బిఎల్వోలు వస్తారని, వారికి మీ ఓటర్ కార్డులో సవరణలను, ఆధార్ కార్డు అధారంగా, చదివిన పత్రాలలో (సర్టిఫికెట్లు) అధారంగా సరి చేసేందుకు వీలుంటుందని అందుకుగాను ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాహసిల్దార్ కరుణాకర్ రెడ్డి కోరారు. ఇంకా ఏదైనా సమస్య ఉన్న వెంటనే గ్రామ కార్యదర్శి తెలియపరచి తమ దృష్టికి తీసుకురావాలని కోరారు

## ఘనంగా బంగారు మైసమ్మ బోనాలు



**అక్షర విజేత జడ్చర్ల**

జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలంలోని బంగారు మైసమ్మ దేవాలయంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలకు మాజీ జడ్పీటీసీ మోహన్ నాయక్ , యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి, మాజీ ఎంపీపీ హన్మగళ్ల నర్సింహులు ముఖ్యఅథితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా అభిమన్యు రెడ్డి మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని కోరారు.

## ఖమ్మం జిల్లా మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ గుర్తింపు కార్డులు ఆవిష్కరణ

**అక్షర విజేత ఖమ్మం టౌన్ :**



ఖమ్మం డిస్ట్రిక్ట్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ ఐడి కార్డులను డిఎమ్ అండ్ హెచ్ ఓ వరికుంట సుబ్బారావు మరియు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి లు ఆవిష్కరించారు . ఈ ఐడి కార్డును కలిగి ఉండటం వల్ల మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ నుండి సపోర్ట్ మరియు గుర్తింపు లభిస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిస్ట్రిక్ట మెడికల్ ల్యాబ్అసోసియేషన్ ప్రెసిడెంట్ గుండెపోగు నరేష్ ,వైస్ ప్రెసిడెంట్ ఎం.వినయ్ కుమార్ , సెక్రటరీ రాయండ్ల క్రాంతికుమార్ , ఎండీ సల్మాన్ , జి.కళ్యాణ్ , జి.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## చెల్లని చెక్కు కేసు లో6 నెలలు జైలుశిక్ష

**ఖమ్మం లీగల్ అక్షర విజేత ఖమ్మం**

ఖమ్మం రూరల్ మండలం సప్తగిరి నగర్ కు చెందిన చెల్లని చెక్కు కేసులో నిందితరాలైన తెనాలి ఆంజనేయ ప్రసాద్ కు ఖమ్మం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయాదికారి కాసరగడ్డ దీప ఆరు నెలల జైలు శిక్షతో పాటు నింది తుడు పిర్యాదు దారుడు కి 20 లక్షల రూపాయలు నష్టపరిహారం కింద చెల్లించ వలెనని మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఖమ్మం పట్టణం ముస్తఫా నగర్ ప్రాంతానికి చెందిన పిర్యాది పసుపులేటి శ్రీనివాసరావు వద్ద నిందితుడు తనకుటుంబ అవసరాల నిమ్మిత్తం 10/4/2016 నాడు పది లక్షల రూపాయిలను తీసుకొని అదే రోజు ప్రాంసరి నోటు రాయించి ఇచ్చినాడు తరువాత పిర్యాది తన ఋణం తిరిగి చెల్లించమని ఓత్తిడి చేయగా 22/1/2018 నాడు పిర్యాదికి నిందితుడు పదమూడు లక్షల రూపాయిలకు చెక్కు జారిచేసినాడు అట్టి చెక్కు ను పిర్యాది తన బ్యాంకు ఖాతా లో జమ చేయగా, నిందితుని ఖాతాలో సరిపడ నగదు లేక పోవడంతో చెక్కు నిరాధారణకు గురి అయ్యింది. పిర్యాది తన న్యాయవాది అయిన బిళ్ళ శ్రీనివాసరావు ద్వారా లీగల్ నోటిస్ జారి చేసి కోర్టు లో ప్రవేటు కేసు ధాఖలు చేయగా కేసు ను విచారించిన న్యాయధికారి నేరం రుజువుకావడం తో పై విధంగా శిక్ష విధిస్తూ తీర్పుచెప్పారు.

## తెలంగాణ జనసమితి(టీజేఎస్) పార్టీ యువజన విభాగం ఖమ్మం జిల్లా కన్వీనర్ గా భట్టు రాజేందర్ నాయక్

**అక్షర విజేత ఖమ్మం టౌన్**



తెలంగాణ జనసమితి పార్టీ జిల్లా యువజన విభాగం కన్వినర్ గా భట్టు రాజేందర్ నాయక్ ను నియమిస్తూ రాష్ట్ర యువజన విభాగం ప్రెసిడెంట్ సయ్యద్ సలీమ్,భట్టు రాజేందర్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సలీమ్ మాట్లాడుతు రాజేందర్ విద్యార్థి దశ నుండి తెలంగాణ మలిదశ ఉద్యమం లో క్రియాశీలకంగా పని చేసారని టీజేఎస్ పార్టీ లో విద్యార్థి నాయకుని గా కొనసాగుతు పార్టీ కి ఎన్నో సేవలు అందిచారన్నారు. వారి సేవలను గు ర్తిస్తూ ఖమ్మం జిల్లా యువజన కన్వీనర్ గా నియమించామని అన్నారు. ఈ సందర్భంగా యూత్ కన్వీనర్ రాజేందర్ మాట్లాడుతు నాపై నమ్మకం ఉంచి జిల్లా యువజన విభాగం కన్వినర్ గా బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీ కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరావు కి యువజన విభాగం ప్రెసిడెంట్ సయ్యద్ సలీమ్ కి పార్టీ జిల్లా నాయకులకు ప్రత్యకంగా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని రాజేందర్ తెలిపారు.

## షేక్ ఇర్ఫాన్ అకాల మరణం చాలా బాధాకరం మారిశెట్టి వెంకటేశ్వరరావు !!

**అక్షర విజేత నేలకొండపల్లి**



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం నేలకొండపల్లి గ్రామానికి చెందిన షేక్ సలాం కుమారుడు షేక్ ఇర్ఫాన్ ఈరోజు మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. ఇర్ఫాన్ మరణం పట్ల ప్రగాఢ సంతాపం, వారి కుటుంబానికి సానుభూతి తెలిపిన నేలకొండపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు. ఇర్ఫాన్ తండ్రి షేక్ సలాం నేలకొండపల్లి మండల ప్రస్తుత సిపిఐ కౌన్సిల్ సభ్యుడుగా కొనసాగుతున్నారు.

## చిన్నోనిపల్లి గ్రామాన్ని సందర్శించిన మాజీ ఎంపీపీ జె విజయ్ కుమార్

**అక్షర విజేత గట్టు:**

గట్టు మండలం చిన్నోనిపల్లి గ్రామంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ముంపు గ్రామం అయినటువంటి చిన్నోనిపల్లి గ్రామంలోకి వర్షపు నీరు వివిధ వాగులు వంకలు కాలువల ద్వారా నీరు గ్రామంలోకి చేరుతున్న విషయాన్ని తెలుసుకొని ఈరోజు చిన్నోనిపల్లి గ్రామానికి గట్టు తహసీల్దార్ సరిత రాణి తో పాటు చేరుకొని గ్రామాన్ని పరిశీలించారు, ఆర్ అండ్ అర్ సెంటర్కు అన్ని వసతులు సౌకర్యాలు కల్పించనందున ఆఫీసర్లకు తెలియజేస్తూ తక్షణమే చర్యలు తీసుకొని కింది భాగంలో ఉన్న గండి దగ్గర కాలువ నుండి నీటిని డ్యాం బయటకు పంపే విధంగా జె.సి.బి.హిటాచి లతో పని మొదలు,పెట్టాలని కాంట్రాక్టర్ సునీల్ కు తెలిపారు ఆర్ అండ్ ఆర్ సెంటర్ నందు మౌలిక వసతులైన పాఠశాల అంగన్వాడిల సెంటర్ గ్రామపంచాయతీ కార్యాలయం వంటి వసతులు ఏర్పాటు కానందున గ్రామంలోకి నీరు రాకుండా తగు చర్యలు తీసుకోవాలి ఇట్టి విషయాన్ని మాజీ ఎంపీపీ విజయకుమార్ ఈ సమస్యను చరవాణి ద్వారా శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి మరియు జిల్లా కలెక్టర్ కి తెలియజేశారు.



# నాటుదాం ఒక చెట్టు - అమ్మ పేరు మీద

**అక్షర విజేత చిన్నంబావి**

వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారుర్ గ్రామంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ వెంకటస్వామి ఆధ్వర్యంలో చెట్లను నాటిన మండల ఎంపీడీఓ రమణ రావు, ఎంపీఓ రామస్వామి, ఏపీవో ధనుంజయ్ గౌడ్, టెక్నికల్ అసిస్టెంట్ ఈశ్వర్కార్యక్రమంలో పాల్గొని చెట్లు నాటడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పల్లెల్లో పచ్చదనమే లక్ష్యంగా నాటుదాం ఒక చెట్టు - అమ్మ పేరు మీద కార్యక్రమంలో భాగంగా చిన్నమారూర్ ఎక్స్ రోడ్డు నుండి చిన్నమారు గ్రామం వరకు రోడ్లకు ఇరువైపులా చెట్లను నాటారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ ఒక చెట్టును నాటి గ్రామాన్ని పచ్చదనం గా మార్చాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్నమారుర్ గ్రామ ఉపాధిహామీ కూలీలు, గ్రామపంచాయతీ సెక్రటరీ వెంకటస్వామి, ఎంపీడీవో రమణారావు, ఎంపీఓ



రామస్వామి, ఏపీవో ధనుంజయ్ గౌడ్, టెక్నికల్ అసిస్టెంట్ ఈశ్వర్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.

# రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయాలి



**అక్షర విజేత నేలకొండపల్లి**

ఖమ్మం జిల్లా కూసుమంచి మండల కేంద్రంలో బి ఆర్ యస్ పార్టీ కూసుమంచి మండల శాఖ ఆధ్వర్యంలో బి ఆర్ యస్ పార్టీ నాయకులు, రైతులతో కలిసి ర్యాలీని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య మహమ్మద్ ఆసిఫ్ పాషా మాట్లాడుతూ తెలంగాణ రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో లాగా పంట పెట్టుబడి సాయాన్ని సమయానికి అందించాలని అన్నారు. తదనంతరం మండల వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి మండల వ్యవసాయ అధికారికి మెమోరండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాసాని సైదులు, బానోత్ కిషన్ నాయక్, షేక్ అలీ కొండపల్లి వెంకటేశ్వర్లు, శ్రీను నాయక్, కొలిశెట్టి శ్రీను, నల్లమోతు శ్రీను, నాగండ్ల అప్పారావు, అర్వపల్లి ఉపేందర్, మంద నాగులు, ఆడెపు సతీష్, దొంగరి శ్రీను, బక్కతట్ల ఉప్పయ్య పడిశాల గోపయ్య, గోపి రాము, తోడేటి మల్లయ్య, కొండపల్లి సతీష్, పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఎమ్మెల్యే చొరవతో తీరనున్న గ్రామీణ విద్యుత్ సమస్యలు

**- వనపర్తి నియోజకవర్గానికి మంజూరైన విద్యుత్ ఉప కేంద్రాలు**

**- ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే. - సానుకూలంగా స్పందించిన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క**

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**



వనపర్తి నియోజకవర్గం లో గ్రామీణ ప్రాంతంలో వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామీణ ప్రాంత ప్రజానీకానికి, రైతన్నలకు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ఆ ఇబ్బందులు దూరం కానున్నాయి. గత 20 రోజుల క్రితం నియోజకవర్గ పరిధిలోని విద్యుత్ సమస్యలపై జిల్లా విద్యుత్ అధికారులతో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించి. సమస్యల పరిష్కారానికి కావలసిన ఉప కేంద్రాలు విద్యుత్ లైన్ లో ఏర్పాటు తదితరాలపై వివరాలను సేకరించారు. నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేయవలసిన విద్యుత్ ఉప కేంద్రాలు, విద్యుత్ లైన్ల ఏర్పాటుపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ప్రత్యేకంగా సమావేశమై సమస్యల పరిష్కారానికి కావలసిన ఏర్పాట్లపై చర్చించారు. అందుకు సానుకూలంగా స్పందించిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గ పరిధిలోని వనపర్తి మండలం మెంటపల్లి,కాశీంనగర్,నాగవరం, రాజనగరం,గోపాల్పేట మండలం తాడిపర్తి,పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లి.శ్రీరంగాపురం మండలంలోని నగరాల గ్రామాలలో 33/11 కేవీ ఉప కేంద్రాల నిర్మాణాలను చేపట్టేందుకు కావలసిన చర్యలు వెంటనే తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించి నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుతో నియోజకవర్గ పరిధిలోని లో వోల్టేజ్ సమస్య లు పరిష్కారం అవుతాయని అందుకు సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క కి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు.

## తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ జానపద దినోత్సవ వేడుకలు

**అక్షర విజేత ఖమ్మం :**
నగరంలోని పెవిలియన్ గ్రౌండ్ నందు ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా జానపద కళాకారులు మాట్లాడుతూ కనుమరుగైపోతున్న జానపద కళల్ని బతికించాలని , అర్హులైన నిరుద్యోగ కళాకారులను గుర్తించి ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వాలని , వృధా కళాకారులకు కొత్త పెన్షన్లు ఇవ్వాలని , ప్రభుత్వం నుంచి నిరుద్యోగ కళాకారులు అందరు కూడా ప్రభుత్వం ద్వారా కార్యక్రమాలు ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు . అర్హులైన వృద్ధ కళాకారులందరికి పదివేల రూపాయలు పెన్షన్ అదే విధంగా జానపద అకాడమీ ఏర్పాటు చేయాలని జిల్లాలో ఉన్నటువంటి అన్ని రకాల జానపద కళారూపాలకి పునర్జీవం పోయాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పోలూరి రాము , రాష్ట్ర కార్యదర్శి పమ్మి రవి , జిల్లా ప్రధాన



కార్యదర్శి ఆర్ఎం పులా సతీష్ , జిల్లా గౌరవ అధ్యక్షుడు నంద్యాల నాగేశ్వరరావు , సీనియర్ కళాకారుడు కొచ్చర్ల గురవయ్య , జిల్లా ప్రచార కార్యదర్శి అద్దంకి నరసింహారావు , జిల్లా కమిటీ సభ్యులు డప్పు శ్రీకాంత్ , పెద్దపాక విజయ్ , హిందూ జైహింద్ , డప్పు శివ , కొల్లిపాక నాగేశ్వరరావు మరియు తదితర కళాకారులు పాల్గొనడం జరిగింది .

## మెగాస్టార్ చిరంజీవి 69వ జన్మదిన వేడుకలు

**అక్షర విజేత ఖమ్మం టౌన్** నగరంలో గురువారం మెగాస్టార్ చిరంజీవి 69వ పుట్టినరోజు వేడుకలలో భాగంగా తెలంగాణ చిరంజీవి యువత ఖమ్మం జిల్లా అధ్యక్షులు వీరేష్ గౌడ్ ఆధ్వర్యంలో పలు సేవ కార్యక్రమాలు చేపట్టారు . మొదట శ్రీనివాస థియేటర్ నందు కేక్ కటింగ్ ఆ తర్వాత మాతా – శిశు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా అభిమానులు మెగాస్టార్ చిరంజీవి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని అలాగే మెగాస్టార్ చిరంజీవి వశిష్ఠ కాంబినేషన్లో తెరకెక్కుతోన్న చిత్రం 'విశ్వంభర సూపర్ బంపర్ హిట్ ఐ ఆ మూవీ వేడుకలను ఫ్యాన్స్ మధ్యలో జరుపుకోవాలని ఆకాంక్షించారు . అనంతరం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎండీ .సాదిక్ అలీ



, గంగిశెట్టి శ్రీనివాస్ , సూరజ్ , మహేష్ , రామ్ చరణ్ ఫ్యాన్స్ నగర అధ్యక్షులు కొమ్ము విజేత , పవన్ కళ్యాణ్ ఫాన్స్ జిల్లా అధ్యక్షులు గడ్డం మహేష్ , లక్ష్మణ్ , జి వివిఎల్ నర్సింహారావు , నాగరాజు తదితరులు పాల్గొన్నారు .

## ప్రజలు తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయి : మాజీ ఎమ్మెల్యే మెచ్చా



**అక్షర విజేత అశ్వారావుపేట**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ 2లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని. బి ఆర్ ఎస్ అధిష్ఠానం పిలుపుతో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. అశ్వారావుపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ధర్నా అనంతరం తాసిల్దార్ కు. మెమొరాండం అందజేసారు. ఈ సందర్భంగా మెచ్చానాగేశ్వరరావు. మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంలో అబద్ధాలకు హద్దు లేకుండా పోయిందనీ.కాంగ్రెస్ ఎన్నికల్లో చెప్పింది 40వేల కోట్లు,కేబినెట్ లో చెప్పింది 31వేల కోట్లు,మొన్న ప్రకటించింది 17900కోట్లు,వాస్తవానికి చేసింది మాత్రం 7500కొట్లని, బిఆర్ఎస్ పాలనలో రైతు రుణమాఫీ మరియు రైతు బంధు ద్వారా లక్షా రెండు వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశామని,కాంగ్రెస్ పూర్తి చేశామని చెప్తున్న రుణమాఫీ పూర్తిగా అబద్ధమని, ఏక కాలంలో రుణమాఫీ అని మొత్తం 3 విడతల్లో మమా అనిపించారని. సాకులు చెప్తూ రైతులను తిప్పలు పెడుతున్నారని,బ్యాంకుల చుట్టూ అధికారుల చుట్టూ తిరగలేక రైతులు మొరపెట్టుకుంటున్నారని,రైతు బంధు ఎగగొట్టి రుణమాఫీ పేరిట చేసిన డ్రామా ఫెయిల్ అయిందని,ఆఖరికి దేవుళ్లపై ఒట్టు వేసి మరి ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చి మాట తప్పినారని. మరి ముఖ్యంగా సమ్మక్క సారక్క తల్లి సాక్షిగా మాట ఇచ్చి రేవంత్ రెడ్డి మాట తప్పాడని. రానున్న రోజుల్లో దాని ఫలితం చూస్తాడని. రుణమాఫీ అయిందని రేవంత్ రెడ్డి అంటుంటే ఆయన క్యాబినెట్ లో ఉండే మంత్రులు ప్రక్రియ పూర్తి కాలేదని అనడం చూస్తే పరిపాలన చేయడం విరికి చేతకావట్లదని స్పష్టంగా అర్థం అవుతుందని. ఏది ఏమైనా ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ 2.లక్షల రూపాయల రుణమాఫీ చేసే దాకా ఈ పోరాటం ఆపమని..కాంగ్రెస్ మేడలు వంచి రుణమాఫీ చెపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జుజ్జురి వెంకన్న బాబు,మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి,మోహన్ రెడ్డి, నారం రాజశేఖర్. కళాపాల దుర్గయ్య,ప్రసాద్,శ్రీరామ్ మూర్తి,గుడవర్తి వెంకటేశ్వరరావు, చిప్పనపల్లి బాజరయ్య,కాలపాల సురేష్,నక్క రాంబాబు,ధర్మ రావు,మోటూరి మోహన్,తలం సూరి,అశ్విన్, జోగారావు,పోడియం వెంకటేశ్వరరావు,తగరం హరి,తదితరులు ఉన్నారు.

## ఎఆర్ఎస్ఐ కుటుంబ సభ్యులకు విడో, కార్పస్ ఫండ్ చెక్‌లను అందజేత

**అక్షర విజేత గద్వాల్ టౌన్**



జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీస్ సాయుధ దళ కార్యాలయంలో ఎ ఆర్ ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్న కె ఎస్ సురేష్ బాబు ఈ సంవత్సరం జనవరి నెలలో అనారోగ్యం తో మరణించగా వారి భార్య సువర్తమ్మ కు కార్పస్ ఫండ్ కింద 50 వేల రూపాయలచెక్ ను, విడో ఫండ్ క్రింద పది వేల రూపాయల చెక్ ను ఈ రోజు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, తమ ఛాంబర్ లో వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మరణించిన అధికారి కుటుంబ ప్రస్తుత స్థితిగతులను ఎస్పీ అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకు అండగా ఉంటామని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏ. ఓ సతీష్ కుమార్ సూపరింటెండెంట్ నయీం ఎ ఆర్ ఎస్ ఐ భార్య సువర్తమ్మా మరియు వారి కుటుంబ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నాటుదాం ఒక చెట్టు - అమ్మ పేరు మీద..



**అక్షర విజేత జడ్చర్ల**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పల్లెల్లో పచ్చదనమే లక్ష్యంగా నాటుదాం ఒక చెట్టు – అమ్మ పేరు మీద అనే కార్యక్రమంలో భాగంగా గురువారం రోజు జడ్చర్ల నియోజకవర్గం నవాబు పేట మండలంలోని కాకర్ల పహాడ్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో చెట్లను నాటారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ ఒక చెట్టును నాటి గ్రామాన్ని పచ్చదనం గా మార్చాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాకర్ల పహాడ్ గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రీలత, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్,బక్క బాలయ్య, బోయ్యరి నర్సింలు, కట్ట వీరన్న, కారోబార్ నరసింహులు, తానేం లక్ష్మీనారాయణ, మైనుద్దీన్,పంచాయితీ సిబ్బంది మరియు యువజన నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ రూమును ప్రారంభించిన కార్పొరేటర్



**అక్షర విజేత ఖమ్మం టౌన్**
ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల మెయిన్ గేటు వద్ద ఏర్పాటుచేసిన సెక్యూరిటీ రూమ్ ను గురువారం 41వ డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపల్ సుంకర రాజేశ్వరరావు సతీమణి సుంకర స్వర్ణలత జ్ఞాపకార్థంగా వారి సొంత నిధులతో ఈ సెక్యూరిటీ రూమును ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సరిత, సృజన గౌడ్ వైస్ ప్రిన్సిపల్ అడ్మిన్, మరియు మురళీకృష్ణ పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ లో జోగులాంబ గద్వాల్ జిల్లా వాసికి బి ఏస్ సిక్స్ టూవిల్లర్స్ ట్రైనింగ్ సర్టిఫికెట్



**అక్షర విజేత అయిజ:**
ఆంధ్ర ప్రదేశ్ విశాఖపట్నం లో బుదవారం నిర్వహించిన కార్యక్రమానికి చిన్న తాండ్రపాడ్ గ్రామానికి చెందిన జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ మండలం టూ విల్లర్స్ మెకానిక్ యూనియన్ జిల్లా సహాయక కార్యదర్శి బోయ సత్యం బీఎస్ సిక్స్ మెకానికల్ ఇంజనీరింగ్ బాబు పిలుపు మేరకు విశాఖపట్నం లో నిర్వహించిన బి ఎస్ సిక్స్ ట్రైనింగ్ కు హాజరై ట్రైనింగ్ సర్టిఫికెట్ పొందడం జరిగింది ఈ కార్యక్రమానికి అయిజ మండల టూ విల్లర్స్ మెకానిక్ సభ్యుడు రమేష్ పాల్గొనడం జరిగింది.

## దేశ సంపదను మోది... అదానీకి కట్టాబెడుతుండు



**అక్షర విజేత గద్వాల్ టౌన్**
గన్ పార్క్ వద్ద మంత్రులు, ఎంపి లతో కలిసి ధర్నాలో పాల్గొన్న..జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ.ఏఐసిసి పిలుపుతో దేశ సొమ్మును అదానీ మెగా కుంభకోణంపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాదు నగరం నడిబొడ్డున గన్ పార్క్ వద్ద తలపెట్టిన ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు,తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్,ఎంపిలు మల్లు రవి,వంశీకృష్ణ, మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ పాల్గొన్నారు.. అదానీ దోచుకున్న సొమ్మును రాబట్టాలని,దేశ సొమ్మును మోదీ అదానీకి కట్టాబెడుతున్నారని, వాస్తవాలు బయటకు రావాలంటే %జీూజ% కమీటీ వేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు గన్ పార్క్ నుంచి ఈడీ కార్యాలయాన్నికి పిర్యాదు చేసేందుకు బారీ ఎత్తున బయలుదేరారు

## పలు వివాహ వేడుకల్లో హాజరైన మున్సిపల్ చైర్మన్

**అక్షర విజేత గద్వాల్ టౌన్**



గద్వాల పట్టణంలోని జరిగిన పలు వివాహ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ శ్రీ బి.యస్.కేశవ్ హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అదేవిదంగా నామకరణ మహెూత్సవం కార్యక్రమంలో పాల్గొని బాబుకి అక్షింతలు వేసి ఆశీర్వాదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ శ్రీమన్నారాయణ కాంగ్రెస్ పార్టీ గద్వాల టౌన్ అధ్యక్షులు ఇషాక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదొడ్డి రామకృష్ణ కొండపల్లి ఈశ్వర్ రంజిత్ కుమార్ క్రాంతికుమార్ మెకానిక్ మధు గోపాల్ బిసన్న మూర్తి మరియు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అక్షర అగ్నికణం షోయ బుల్లాఖాన్ 76వ వర్ధంతి అక్షర నివాళి

## మహమ్మద్ అబ్బాస్ ప్రధాన కార్యదర్శి ఆవాస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ



**అక్షర విజేత ఖమ్మం:**
"మరణం అనివార్యం,చావునుండి ఎవరు తప్పించు కోలేరు.ఆ మరణం ఒక మంచి లక్ష్యం కోసమైతే గర్వించాలి.నేను దేశం కోసం మరణిస్తున్నందుకు నాతో పాటు మీరు సంతోషించాలి" అని మరణశయ్య మీదినుండి తల్లి,దండ్రులకు, భార్యకు హితబోధ చేయడం అనేది వీరులకే సాధ్యం. ఆ వీరుడు ఎవరంటే? అక్షరాన్ని అగ్నికణంలా మార్చి హైదరాబాద్ సంస్థానంలోని దొరల,దేశ్ ముఖ్ ల, రజాకార్ల ఆగాడాలను,నిజాం నిరంకుశ పాలనను సవాల్ చేస్తూ నిప్పుకణికల్లాంటి అక్షరాలతో నిజాం వెన్నులో వణకుపుట్టించిన ధీరుడు షహీద్ షోయబుల్లా ఖాన్. హైదరాబాద్ విముక్తి కోసం ప్రాణాలనే పణంగా పెట్టిన తెలంగాణ నిప్పురవ్వ షోయబుల్లాఖాన్ ను నిజాం ప్రభుత్వం దారుణంగా హతమార్చింది.నేడు షోయబుల్లాఖాన్ 76వ వర్ధంతి.ఈ సంధర్భంగా మతమౌఢ్యంపై,లౌకిక, ప్రజాస్వామిక విలువల కోసం ఆయన సాగించిన వీరోచిత పోరాటాన్ని స్మరించి స్పూర్తి పొందుదాం.నిరంకుశత్వం ప్రజలపై కత్తులు దూస్తే అక్షరం ఆయుధమవుతుంది.కత్తుల కోలాటంపై కలం కన్నెర్రచేస్తుంది.ఆ కలానికి సైద్ధాంతిక పటుత్వం తోడయితే పెత్తనాన్ని ధిక్కరించే స్వేచ్ఛాగీత మవుతుంది. పీడనను ఎదురించే పిడికిళ్ళకు ఊపిరి పోస్తుంది.ఒక్క సిరా చుక్క అక్షర రూపం దాల్చి లక్షలమెదళ్లలో కదలిక తెస్తుంది.తిరుగుబాటుకు బీజాలు నాటుతుంది.నిప్పులు కక్కే అక్షరాలు రాసిన ఆ కలం షోయబుల్లాఖాన్ ది.1920 అక్టోబర్ 17న ఖమ్మంజిల్లా సుబ్లేడ్ లో లాయహున్నీసాబేగం,హబీబుల్లా దంపతులకు షోయబుల్లాఖాన్ జన్మించాడు.తండ్రి రైల్వేలో కానిస్టేబుల్,గాంధేయవాది.తల్లి గృహిణి,విశాల భావాలు కలిగిన మహిళ.షోయబ్ బొంబాయిలో ఇంటర్మీడియట్ వరకు చదివి హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి జర్నలిజంలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేశాడు.తెలంగాణ అగ్నిగోళంలా మండుతున్న కాలమది. భూస్వాముల,దొరల,దేశ్ ముఖ్ ల రాక్షసత్వాన్ని ఎదురిస్తూ హైదరాబాద్ సంస్థానంలో రగల్ జెండాలు ఎత్తుకొని దోపిడి సాగదంటూ సామాన్యుడు సాయుధుడై సమరం సాగిస్తున్న రోజులవి.సరిగ్గా అప్పుడే గుండెల నిండా ప్రజాస్వామ్య కాంక్షతో, దుర్మార్గ పాలనను ఎదురించే చైతన్యంతో ఉస్మానియా క్యాంపస్ నుంచి షోయబుల్లా ఖాన్ డిగ్రీ పట్టా చేతపట్టుకొని బయటకొచ్చాడు.తాను చదివిన చదువుకు కోరుకుంటే ఏఉద్యోగమైనా కాళ్ల దగ్గరకే వచ్చేది.కానీ ఎన్నో ఆదర్శాలు, సమాజానికి ఏదో మేలు చేయాలనే ఆలోచనలు, అన్యాయాన్ని ప్రశ్నించాలనే తపన నరనరాన పాకుతుంటే తలదించుకుని ఉద్యోగం ఎలా చేయగలడు? అందుకే అక్షరాన్ని ఆయుధంగా మలిచి ప్రజల పక్షాన సమరం చేయాలనుకున్నాడు.ప్రజా పాత్రికేయుడుగా జీవితం ప్రారంభించాడు.జాతీయ భావాలను ప్రోత్సహిస్తున్న తేజ్ ఉర్దూ వారపత్రికలో సబ్ ఎడిటర్ గా చేరాడు.నిజాం నిరంకుశత్యం గురించి.దొరలు, పటేల్,పట్వారీలు,భూస్వాములు,రజాకార్లు ప్రజల పై సాగిస్తున్న అమానుషకృత్యాలను విమర్శిస్తూ వ్యాసాలు రాయడం ప్రారంభించాడు.ఆయన వ్యాసాలు సహజంగానే పాలకవర్గాలకు రుచించలేదు.ఆ కారణంగా తేజ్ పత్రిక నిషేధానికి గురైంది.ఆ తరువాత మందుముల నరశింగరావు ఆధ్వర్యంలో నడుస్తున్న రయ్యత్ ఉర్దూపత్రికలో చేరి మరింత పదును పెంచి తన రచనలు కొనసాగించాడు.షోయాబుల్లాఖాన్‌కు అజ్ఞాత వ్యక్తుల నుండి బెదిరింపు లేఖలు రాసాగాయి.ఆ బెదిరింపులను ఆయన ఏ మాత్రం ఖాతరు చేయలేదు.చివరకు రయ్యత్ పత్రిక కూడా పాలకవర్గాల ఆగ్రహానికి గురై మూతపడింది. ఆయన అధైర్యపడలేదు.ప్రజల పక్షంగా నిరంకుశ పాలకుల విరీద పోరాటం సాగించాల్సిందేనని షోయాబుల్లాఖాన్ నిశ్చయించుకున్నాడు.స్వయంగా జాతీయ పత్రికను ఆరంభించడానికి పూనుకున్నాడు. తల్లి,భార్యలపై ఉన్న నగలు అమ్మి రామకృష్ణారావు ఇళ్ళు అద్దెకు తీసుకుని ఇమ్రోజ్ అనే ఉర్దూ దినపత్రికను ప్రారంభించాడు.ఇమ్రోజ్ ప్రథమ సంచిక 1947 నవంబరు 15న విలువడింది.ఆర్థిక ఇబ్బందులు చుట్టుముడ్తున్నా,ఇమ్రోజ్‌ను ప్రజల పత్రికగా తీర్చిదిద్దాడు.నిజాం నిరంకుశత్వం, ఉన్మాదుల మతదురహంకారం మీద తిరుగులేని సమరం కొనసాగించాడు. దేశానికి స్వాతంత్ర్యం లభించి,సంస్థానాలన్నీ ఇండియన్ యూనియన్‌లో కలసి పోతున్నాయి. జునాఘడ్,రాంపూర్,కాశ్మీర్ సంస్థానాలతో పాటుగా బ్రిటీష్ పాలకులతో స్నేహం నెరపిన నైజాం ఇండియన్ యూనియన్‌లో విలీనం కావడానికి నిరాకరించారు.ఆ క్లిష్ట పరిస్థితుల్లో ఇమ్రోజ్ పత్రికా సంపాదకునిగా షోయాబుల్లాఖాన్ బృహత్తర బాధ్యతలను నిర్వర్తించాడు.

నైజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్‌లో విలీనం చేయాలని కోరుతూ సంపాదకీయాలు రాశాడు.భారతదేశ ప్రయోజనాల దృష్ట్యా విలీనం ఎంతటి అవసరమో వివరిస్తూ నిజాం నిరాకరణ వెనుక గల స్వార్ధ రాజకీయాలను తూర్పార పడుతూ వ్యాసాలు ప్రచురించాడు.ఏడుగురు ముస్లిం మేధావులు విలీనానికి మద్దతుగా చేసిన తీర్మానాన్ని పత్రికలో ప్రచురించాడు. హైదరాబాద్ సంస్థానం పరిధిలోని ప్రజలలో ఎక్కువ మంది ఉర్దూ చదువుకున్న వారు కావడంతో ఇమ్రోజ్ రాతల ప్రభావంతో రోజురోజుకూ విలీనానికి అనుకూలంగా మేధావులు,ప్రజలు స్పందించ సాగారు.1948 జనవరి 29 నాటి ఇమ్రోజ్ సంచికలో 'పగటి ప్రభుత్వం-రాత్రి ప్రభుత్వం' అను శీర్షికతో షోయాబుల్లా రాసిన సంపాదకీయం సంచలనం సృష్టించింది. "...ఈనాడు గ్రామస్థులు ప్రభుత్వ తిరుగలిలో పిండి చేయబడుతున్నారు. ఇంత వరకు జరిగిన సంఘటనలు ప్రజల ఎదుట ఉన్నాయి.అరాచకం ఏవిధంగా రాజ్యం చేస్తోందో అందరికి తెలుసు దొరలు,రజాకార్లు పగలు గాంధీ టోపీలు ధరించి గాంధీజీకి జై అనే నినాదాలు చేస్తూ,రాత్రి గ్రామాలను దోచుకుంటున్నారు.ఒక గ్రావిరీణుడు బాధతో 'పగటిపూట ఒక ప్రభుత్వం, రాత్రి మరొక ప్రభుత్వం రాజ్యం చేస్తున్నది' ఆన్న మాట సత్యదూరమేవిరీ కాదు..." అని ఆ సంపాదకీయం లో పేర్కొన్నాడు. ఈ రాతలు నిజాం గుండెల్లోకి బుల్లెట్టులా దూసుకెళ్లాయి. దొరలకు,రజాకార్లకు వాతలు పెట్టాయి.ఖాసిం రజ్వీ నుంచి బెదిరింపు లేఖ వచ్చింది.అయినా షోయబుల్లాఖాన్ బయపడలేదు. అన్యాయం ఎక్కడ జరిగితే అక్కడికి వెళ్ళాడు.ఇమ్రోజ్ పత్రిక నిజాం వ్యతిరేక గొంతుకగా మారింది. ప్రజలలో మతాలకతీతంగా చైతన్యం పెరగసాగింది. దీంతో నిజాంను వ్యతిరేకిస్తూ వార్తలు రాస్తే చేతులు నరికేస్తామని,పత్రికను సర్వనాశనం చేస్తామని 1948 ఆగస్టు 19న హైదరాబాద్ లో జరిగిన సభలో ఖాసిం రజ్వీ బహిరంగంగానే బెదిరించాడు.అయినా షోయబుల్లాఖాన్ తగ్గలేదు.సత్యాన్వేషణలో ప్రాణాలు పోవడం గర్వించదగ్గ విషయమన్నాడు. ఆగస్టు 22 అర్ధరాత్రి వరకు కాచిగూడ చౌరస్తాలోని ఇమ్రోజ్ పత్రిక ఆఫీసులో పని పూర్తి చేసుకుని నడుస్తూ లింగంపల్లిలోని తన ఇంటికి బయలు దేరారు షోయబుల్లాఖాన్,ఆయన బావమరిది ఇస్మాయిల్ ఖాన్.చప్పల్ బజార్ కు చేరగానే అకస్మాత్తుగా పదిమంది నిజాం ప్రభుత్వ గూండాలు షోయబుల్లాఖాన్ పై విరుచుకుపడ్డారు.తన రాతలతో నిజాంకు,దొరలకు చెమటలు పట్టించిన ఆ ధీరుని చేతులను నరికేశారు.భయమంటే తెలియని ఆ గుండెలపైకి బుల్లెట్ల వర్షం కురిపించారు. అడ్డుకో బోయిన ఇస్మాయిల్ చేతులు నరికారు. తుపాకీ చప్పుళ్లు విని స్థానికులు బయటకురావడంతో దుండగులు పారిపోయారు.నెత్తుటి మడుగులో ఉన్న షోయబుల్లాఖాన్ ను ఉస్మానియా హాస్పిటల్ కు తరలించారు.రెండు గంటల తరువాత స్పృహలోకి వచ్చిన షోయబుల్లాఖాన్ "మరణం అనివార్యం, చావునుండి ఎవరు తప్పించుకోలేరు.ఆ మరణం ఒక మంచి లక్ష్యం కోసమైతే గర్వించాలి.నేను దేశం కోసం మరణిస్తున్నందుకు నాతో పాటు మీరు సంతోషించాలి" అని తల్లి, దండ్రులకు, భార్యకు చెప్పాడు. మిత్రులతో ఇమ్రోజ్ పత్రికను కొనసాగించాలని కోరాడు.ఇరవై ఎనిమిది సంవత్సరాల యుక్త వయస్సులోనే ఎంతో మనోధైర్యం, పరిణితి ప్రదర్శించాడు. హైదరాబాద్ సంస్థానం భారత్ లో విలీనం కావాలని, దేశంలో ప్రజలంతా కలిసి,మెలిసి ఉండాలని, మతమౌఢ్యం లేని ప్రజాస్వామిక పాలన రావాలన్నది షోయబుల్లాఖాన్ కల,దాని కోసం నడిరోడ్డు మీద ప్రాణాలనే బలిపెట్టాడు.నిజాం తన మతం వాడే కదా అని నిరంకుశ పాలనను సవాల్ చేయడం మానలేదు. రజాకార్లు తన మతస్తులే కదా అని వారి దారుణ కృత్యాలను ఎండగట్టం ఆపలేదు.తన మత రాజ్యం ఏర్పాటు చేస్తామంటున్నారు కదా అని గుడ్డిగా మతమౌఢ్యంతో కొట్టుకుపోలేదు. హైదరాబాద్ సంస్థానంలోని ప్రజలు మతమౌఢ్య పాలనలో కాకుండా లౌకిక, ప్రజాస్వామిక దేశంలో భాగస్వాములు కావాలని కోరుకున్నాడు.దేశ విభజన జరిగి,మత విద్వేషాలు తారాస్థాయిలో ఉన్న ఆ సమయంలో ఇలాంటి ఉదాత్తమైన భావాలు కలిగి ఉండడం,ఆ విలువల కోసం ప్రాణాలర్పించడం సాధారణమైన విషయం కాదు. అలాంటి త్యాగమూర్తుల సందేశం నేడు దేశానికి ఎంతో అవసరం.మత విశ్వాసాలకు అతీతంగా యువతీ,యువకులందరికి ఆయన ఆదర్శనీ యుడు. ప్రగతిశీల, ప్రజాస్వామిక శక్తులు దీనిని ఓ గుణపాఠంగా తీసుకో వాలి.షోయబుల్లాఖాన్ లాంటి త్యాగధనులు నెలకొల్పిన విలువలు నేటి తరాలకు అందించటానికి కృషి చేయాలి.తద్వారా మతోన్మాద రాజకీ యాలను సమర్ధవంతంగా ఎదుర్కోగలం. దేశాన్ని మతోన్మాద ప్రమాదం నుండి కాపాడుకోగలం. అదే షోయబుల్లాఖాన్‌కు నిజమైన నివాళి...

# ఆంక్షలు లేకుండా రైతులందరికీ ఋణ మాఫీ చేయాలి

## మాజీ జడ్పీటీసీ శ్రీమతి బాసు శ్యామల హనుమంతు నాయుడు



**అక్షర విజేత గట్టు:**
రైతులందరూ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ అంతరాష్ట్ర రహదారి దగ్గర బాసు శ్యామల,హనుమంతు నాయుడు,ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం,ఆంక్షలు లేకుండా రైతులందరికీ ఋణ మాఫీ చేయాలి మాజీ జడ్పీటీసీ,శ్రీమతి బాసు శ్యామల,హనుమంతు నాయుడు రైతులందరూ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ అంతరాష్ట్ర రహదారి దగ్గర బాసు శ్యామల,హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం,ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ గట్టు మండలం కేంద్రంలోని మరియు అంతరాష్ట్ర రహదారి పై ఎలాంటి ఆంక్షలు లేకుండా గద్వాల్ నియోజకవర్గ రైతులందరూ రెండు లక్షల,రూపాయలు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బాసు హనుమంతు,నాయుడు,ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం,గట్టు మండలం ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా నిరసన తెలిపి ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేశారు,అంతక ముందు,సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం పై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో %ూ%.రాము,రాజు నాయుడు,బాసు గోపాల్,నల్ల గట్ట రాము, టి ఆర్ ఎస్ వెంకటేష్ రాయపురం వీరేష్,బాసు బోజ్జయ్య,రాజగోపాల్,మరియు వివిధ,గ్రామాల పార్టీ నాయకులు,కార్యకర్తలు,మరియు తదితరులు పాల్గొన్నారు. ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ గట్టు మండలం,కేంద్రంలోని మరియు అంతరాష్ట్ర రహదారిపై,ఎలాంటి ఆంక్షలు లేకుండా గద్వాల్ నియోజకవర్గ రైతులందరూ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బాసు హనుమంతు నాయుడు గారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం,నిర్వహించారు, అనంతరం,గట్టు మండలం ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా నిరసన తెలిపి ఎమ్మార్వో కి,వినతిపత్రం అందజేశారు.

# ఆందోళనలో అన్నదాతలు

### రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ అండ..

### మండల పార్టీ అధ్యక్షులు మాడెమోని నర్సింలు..

**అక్షర విజేత జడ్చర్ల..**



తెలంగాణ రాష్ట్రంలో ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి కల్లిబొల్లి మాటలతో రైతులను/ ప్రజలను మోసం చేస్తున్నాడని బిఆర్ఎస్ పార్టీ నవాబుపేట మండల అధ్యక్షులు మాడెమోని నర్సింలు అన్నారు.. జడ్చర్ల నియోజకవర్గం లోని నవాబుపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ / జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఆదేశాలనుసారం నవాబుపేట్ మండల ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.. అనంతరం ర్యాలీగా వెళ్లి నవాబుపేట తాసిల్దార్ కి రైతులకు రెండు లక్షల రుణమాఫీ కొరకు మెమోరడం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆగస్టు 15 లోపే రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పటివరకు 30% రైతులకు మాత్రమే రుణమాఫీ అందజేసి చేతులు దులుపుకున్నారని అన్నారు.. రెండు లక్షల రుణమాఫీలో లేనిపోని అడ్డగోలు నిబంధనలు పెట్టి ఇంకా రాష్ట్రంలో 70 శాతం మంది రైతులకు 2 లక్షల రుణమాఫీ నోచుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందన్నారు.. ఈ కార్యక్రమంలో డిసిసిబి, డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ మాట్లాడుతూ, 6 గ్యారంటీలు అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ దాదాపు తొమ్మిది నెలలు గడుస్తున్న ఇంతవరకు రైతుబంధు ఊసే లేదన్నారు.రైతులకు కానీ రుణమాఫీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు నాయకులకు కావడం సర్వత్ర నిర్చనీయాంశమవుతుందన్నారు.. పేదోడికి కావాల్సిన రుణమాఫీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు, అసెంబ్లీ స్పీకర్ కు కావడం సిగ్గుచేటు అన్నారు.. రైతు భరోసా కింద 15000 రూపాయలు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు అకౌంట్లో ?10 రూపాయలు కూడా వేయడం లేదన్నారు.. రైతుబంధును సీరియల్ లాగా ఎంతకాలం సాగదీస్తారని మండిపడ్డారు..కార్ కొండా ఎక్స్ ఎంపిటిసి పరిగి గోపాల్ మాట్లాడుతూ,రాష్ట్రంలోని ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం యాది మరిచారని, 8 నెలలైనా పెన్షన్ దారులకు 4000 రూపాయలు ఎందుకు పెంచలేదని అన్నారు.. దళిత బంధు పథకాన్ని అర్థాంతరంగా ఎందుకు నిలిపివేశారని, అంబేద్కర్ అభయహస్తం పథకం అడ్రస్ లేకుండా ఎందుకు చేశారని అన్నారు. చిన్న లోపాన్ని భూతద్దంలో పెట్టి కెసిఆర్ కుటుంబం పై విమర్శలు ఎందుకు చేస్తున్నారని మండి పడ్డారు. పల్లెలు పట్టణాల్లో నిరంతర విద్యుత్ సరపరకు ఎందుకు పాతరేశారని, నాణ్యతలేని కరెంటు వల్ల కాలిపోతున్న మోటార్లకు బాద్యులు ఎవరని అన్నారు. మిషన్ భగీరథను మూలన పడేసి మళ్లీ వాటర్ ట్యాంకర్ల రాజ్యమేలుతుందని, ఫ్రీ బస్సు అని ఆశపెట్టి మహిళలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. చాలిసాలని బస్సులతో ప్రజలను ఇబ్బందులకు గురి పెడుతున్నారని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు.. పదేళ్లు సంతోషంగా ఉన్న నేతన్నల జీవితాలను ఎందుకు ఆగం చేస్తున్నారని రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయకుంటే రైతులకు అండగా నిలిచి పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు చేపడతామని, రైతుల పక్షాన రాస్తారోకోలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో నవాబుపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాడేమోనీ నర్సింలు, మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ రాంప్రసాద్, మాజీ ఎంపీపీ శ్రీనయ్య, కోఆప్షన్ నెంబర్ ఎండి తాహెర్, మండల యూత్ ప్రెసిడెంట్ మెండే శీను, మూడా డైరెక్టర్ చెన్నయ్య,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల

# రుణమాఫీ పై మోసపూరిత



**అక్షర విజేత అయిజ**

జోగులంబ,గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో ,రైతుల రుణమాఫీ మోసపూరితంగా,నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకుల అధ్వర్యంలో నేడు ఐజ పట్టణంలో చౌరస్తా పెట్రోల్ బంకు,నందు ధర్నా నిర్వహించిన ఐజ బి ఆర్ ఎస్ నాయకులు అభిమానులు,రైతులు అనంతరం,బి అర్ ఏస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల,పట్ల నిర్లక్ష్య ధోరణి పాటిస్తుందని అన్నారు,గత కొన్ని నెలలు కిందట కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు,రుణమాఫీ,చేస్తామని,రైతుల పక్షాన నిలబడతామని మాట ఇచ్చి రైతులకు రుణమాఫీ చేయకుండా రైతులను నట్టేటన ముంచి నడిరోడ్డు మీద వదిలేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు,ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రైతులకు రుణమాఫీ చేయాలని,రుణమాఫీ పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మరింతగా ఉద్యమం రెట్టింపు అవుతుందని అన్నారు ఇట్టి ధర్నా కార్యక్రమంలో ,బి అర్ ఏస్ పార్టీ సీనియర్ నాయకుడు పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి మున్సిపాలిటీ చైర్మన్ చిన్నదేవన్న సింగిల్ విండో అధ్యక్షుడు పి,మధుసూదన్ రెడ్డి,మాజీ ఎం.ఈ.ఓ,మేరమ్మ, బి అర్ ఏస్ పార్టీ కో,ఆర్డినేటర్ కురువపల్లయ్య,జితేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాతాళి,వీరేష్,అనిల్, పార్టీ కార్యకర్తలు,అభిమానులు, రైతులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ప్రశంసాపత్రాన్నిఅందుకున్న ప్రియాంక

**అక్షర విజేత ఖమ్మం టౌన్**

స్థానిక తెలంగాణ స్టేట్ షెడ్యూల్డ్ క్యాస్ట్ స్టడీ సర్కిల్ కార్యాలయం మేనేజర్ గా పనిచేస్తున్న నాగటి ప్రియాంకవిధినిర్వహణలోఅధికారుల ప్రశంసలనుఅందుకుంది. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఆమె సేవలను అభినందిస్తూ ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అత్యుత్తమ సేవా ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



వైరా: అనారోగ్య సమస్యలతో ప్రైవేటు, కార్పోరేట్ ఆసుపత్రులలో చికిత్స పొందిన పేదలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వైరా నియోజకవర్గంలో 35 మందికి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి బుధవారం పంపిణీ చేశారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ తో కలిసి ఆయన క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. తద్వారా మొత్తం రూ.40 లక్షల మేరకు పేదలకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదల వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తిస్తాయని తెలిపారు. తనవంతుగా వైరా నియోజకవర్గానికి తప్పక సహకారం అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో 50 కుటుంబాల వారు కాంగ్రెస్లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించి.. పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కాంగ్రెస్ నాయకులు బొర్రా రాజశేఖర్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.